నమస్తే తెలంగాణ
మహబూబాబాద్
6 | వరంగల్, ఆదివారం 20 ఏప్రిల్ 2025 | MAHABUBABAD

# రజతోత్సవ సభకు బండెనుక బండి

- సూర్యాపేట నుంచి 23న తొర్రూరుకు, 26న వర్ధన్నపేటకు ఎడ్లబండ్ల ప్రభలు
- బీఆర్ఎస్ సభ కోసం ఊరూవాడ ఏకమవుతున్నయ్
- మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి



సభ ఏర్పాట్ల పరిశీలిస్తున్న మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్‌భాస్కర్, వొడితెల సతీశ్‌కుమార్, పెద్ది సుదర్శన్‌రెడ్డి

తొర్రూరు/వర్ధన్నపేట/ఎల్కతుర్తి, ఏప్రిల్ 19 : ఎల్కతుర్తిలో ఈ నెల 27న నిర్వహించనున్న రజతోత్సవ సభ చరిత్రలో నిలిచిపోతుందని జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. సభకు సూర్యాపేట నుంచి ఎల్కతుర్తి సభకు 30 ఎడ్లబండ్లు ర్యాలీగా రానున్నాయని చెప్పారు. 23న తొర్రూరుకు, 26న రాత్రి వరకు వర్ధన్నపేటకు చేరుకుంటుందని తెలిపారు. ర్యాలీగా వచ్చే వారి కోసం తొర్రూరులో శ్రీనివాసగార్డెన్‌లో, వర్ధన్నపేట సమీపంలోని ఇల్లంద కంఠమహేశ్వరస్వామి ఆలయంలో బస చేసేందుకు గాను శనివారం సూర్యాపేట నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం గుప్పెడు మందితో పోరాటాన్ని ఉద్యమనేత కేసీఆర్ ప్రారంభించి ప్రత్యేక తెలంగాణ సాధించారన్నారు. పదేళ్ల పాటు తెలంగాణ ప్రజల ఆశీస్సులతో ముఖ్యమంత్రిగా కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశాడని గుర్తుచేశారు. రైతులతో పాటు అన్ని కులాలకు కూడా చేయూత నిచ్చేలా సంక్షేమ పథకాలను అమలు చేశారని వివరించారు. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అందుకని ప్రజలు మరోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని చెప్పారు. ఎల్కతుర్తి సభకు వచ్చేందుకు ఊరూవాడ ఏకమై వస్తున్నందున రజతోత్సవ సభ చరిత్రలో నిలిచిపోతుందని చెప్పారు. కేసీఆర్ సభలో పార్టీ శ్రేణులకు, ప్రజలకు అనేక విషయాలు వివరిస్తారన్నారు. పార్టీ శ్రేణులు కూడా పెద్ద సంఖ్యలో తరలిరావాలని జగదీశ్వర్‌రెడ్డి కోరారు. కార్యక్రమంలో తొర్రూరు పార్టీ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, మాజీ జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ తూర్పాటి అంజయ్య, పట్టణ అధ్యక్షులు బిందు శ్రీనివాస్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ.ప్రదీప్‌రెడ్డి, పార్టీ కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు ఎన్నమనేని శ్రీనివాసరావు, మణి రాజు, తూర్పాటి రవి, శంకర్, జైసింగ్, ఎస్కే అంకూస్, కాలునాయక్, రాయేశెట్టి వెంకన్న, జాటోత్ స్వామి, భాస్కర్, సోమలింగం, డిష్ శ్రీనివాస్, ఎల్పుకొండ రమేశ్ పాల్గొన్నారు.కాంగ్రెస్‌కు ఓట్లేసిన ప్రజలే తద్దినం పెట్టాలని చూస్తున్నరు

### రజతోత్సవ సభతోనే ప్రభుత్వ పతనం ప్రారంభం

దుర్మార్గపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓట్లేసిన ప్రజలే ఏడాదిలో తద్దినం పెట్టాలని చూస్తున్నారని, అంత కసితో ప్రజలు ఉన్నారని జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు. ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లను శనివారం ఎమ్మెల్సీలు తక్కళ్లపల్లి రవీందర్‌రావు, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్‌భాస్కర్, వొడితెల సతీశ్‌కుమార్, పెద్ది సుదర్శన్‌రెడ్డి, గ్యాదరి కిషోర్, కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు వాసుదేవారెడ్డి, నాగుర్ల వెంకన్న, రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేశ్‌రెడ్డిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో భావన చూస్తుంటే రజతోత్సవ సభ కాదు ప్రభుత్వ వ్యతిరేక సభగా మార్చుకున్నారని తెలిపారు. ప్రభుత్వంపై ఉన్న కసిని, కోపాన్ని సభకు హాజరవడం ద్వారా వ్యక్తం చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ఓటు వేసి పొరపాటు చేశామని, తప్పు చేశామని రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, ఆ కసితోనే సభకు హాజరవాలని చూస్తున్నారని వివరించారు. సంవత్సరంన్నర కాలంలో ఇంత దుర్మార్గంగా వ్యవహరించిన పార్టీ చరిత్రలో మరే ప్రభుత్వం లేదన్నారు. మేము ఊహించినదానికంటే అత్యధికంగా ప్రజలు ఈ సభకు తరలివస్తారని, ఎక్కడా చూసిన సభ గురించే ప్రజలు చర్చించుకుంటున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ మారెపల్లి సుధీర్‌కుమార్, బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ సతీశ్‌రెడ్డి, వరంగల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చింతం సదానందం పాల్గొన్నారు.













జీ రమేశ్ (462)



జీ తరుణ్ (491)



ఎస్ వినీల్ (984)



ఎన్ హన్సిక (2,422)



జీ సాయి ప్రియ (2,885)

## జేఈఈ మెయిన్స్‌లో శివాని జయకేతనం

హసన్‌పర్తి, ఏప్రిల్ 19 : గత కొన్నేండ్లుగా కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా ఫలితాలు సాధిస్తూ శనివారం ప్రకటించిన జేఈఈ మెయిన్స్ సేషన్-11, 2025 ఫలితాల్లో శివాని జూనియర్ కళాశాల విద్యార్థులు మరోసారి విజయ దుందుబి మోగించారని కళాశాల కరస్పాండెంట్ టీ స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. జీ రమేశ్ 462, జీ తరుణ్ 491, ఎస్ వినీల్ 484, హన్సిక 2,422, సాయిప్రియ 2,885, విజయ్‌కుమార్ 10,004, బీ మున్నా 14,148, రాంప్రసాద్ 17,201, కావ్యశ్రీ 18,044, సందీప్ 19,021, రాంచరణ్ 20,105, రాకేశ్ 23,994, అన్వర్‌పాషా 24,035, హితేశ్ 24,488 ర్యాంకులు సాధించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ స్వామి మాట్లాడుతూ ప్రతిభా వంతులైన విద్యార్థులను ర్యాంకర్లుగా తీర్చిదిద్దడం అందరికీ సాధ్యమే కానీ, సాధారణ విద్యార్థులను ర్యాంకర్లగా తీర్చిదిద్దడం ఒక్క శివానికే సాధ్యమన్నారు. 273 మంది విద్యార్థులకు148 మంది జేఈఈ అడ్వాన్స్‌కు అర్హత సాధించగా వారిని కరస్పాండెంట్ స్వామితో పాటు ప్రిన్సిపాళ్లు జీ సురేందర్‌రెడ్డి, వీ చంద్రమోహన్, డైరెక్టర్లు టీ రాజు, ఎన్ రమేశ్, ఏ మురళీధర్, వీ సురేశ్, ఎస్ సంతోష్‌రెడ్డి అభినందించారు.








సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి, పక్కన మాజీ ఎంపీ బోయినపెల్లి, ఎమ్మెల్సీ పోచంపెల్లి

## లక్షలాదిగా తరలివెళ్దాం..

- రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం
- సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి
- పాల్గొన్న మాజీ ఎంపీ బోయినపల్లి, ఎమ్మెల్సీ పోచంపల్లి

పర్వతగిరి/కాజీపేట, ఏప్రిల్ 19 : చలో వరంగల్‌కు లక్షలాదిగా తరలివెళ్లి బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేద్దామని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు శ్రేణులకు పిలుపునిచ్చారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండగా, కేవలం 16 మాసాల కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు భరించలేక పోతున్నారన్నారు. శనివారం వరంగల్ జిల్లా పర్వతగిరిలోని తన ఇంటి ఆవరణలో నిర్వహించిన మండల ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.

### పరాయి పాలనలో గోసపడుతున్న తెలంగాణ

**– మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్**

ఒక్కడిగా కేసీఆర్ 2001లో తెలంగాణ ఉద్యమాన్ని మొదలు పెట్టి స్వరాష్ట్రాన్ని సాధించారని రాష్ట్ర ప్రణాళికా సంఘం మాజీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. పర్వతగిరిలోని ఎర్రబెల్లి నివాసంతో పాటు గ్రేటర్ వరంగల్ 48, 61వ డివిజన్లలోని బాబుక్యాంప్, దర్గా కాజీపేట చౌరస్తాలో నిర్వహించిన సన్నాహక సమావేశాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యమ నాయకుడే సంక్షేమ సారథిగా ఉంటే రాష్ట్రం ఎలా వెలుగొందుతుందనే దానికి తెలంగాణ నిదర్శనంగా నిలిచిందన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం అనాడు కేసీఆర్ పిడికెడు మందితో కలిసి టిఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేసి ఎన్ని ఆటుపోట్లు, అవమానాలు ఎదురైనా ఎదురొడ్డి పోరాటం సాగించారన్నారు. తెలంగాణ సాధించాక అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే కాకుండా కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి గోదావరి జలాలను రివర్స్ పంపింగ్ చేయడం ద్వారా రాష్ట్రంలో బీడువారిన పొలాలను సస్యశ్యామలం చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. 'నీళ్లు-నిధులు-నియామకాలు' నినాదంతో కేసీఆర్ సారథ్యంలో సాధించుకున్న రాష్ట్రం ప్రస్తుతం పరాయి పాలనలో గోస పడుతున్నదని, తెలంగాణ ప్రజల హక్కుల సాధన, రక్షణ కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఉద్యమనేత కేసీఆర్ 14 ఏండ్లు ఉద్యమాన్ని నడిపి, 2009లో చావు నోట్లో తలపెట్టి రాష్ట్రాన్ని సాధించారన్నారు. తెచ్చుకున్న తెలంగాణను పదేళ్లలో అన్ని విధాలా అభివృద్ధి చేశారని గుర్తుచేశారు. సమైక్యపాలన నాటి రోజులు మళ్లీ రాకుండా ప్రతి ఒక్కరు ముందుకొచ్చి తెలంగాణను కాపాడుకోవాలని వినోద్‌కుమార్ అన్నారు. బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్, పర్వతగిరి మండలాధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, 48, 61 డివిజన్ల పార్టీ అధ్యక్షులు కోటిలింగం, హరినాథ్, పర్వతగిరి మండల ఇన్‌చార్జి చింతల యాదగిరి, పీఏసీఎస్ అధ్యక్షుడు మనోజ్‌కుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్ జోరిక రమేశ్, నాయకులు పత్తి సంపత్, కుమ్మరి సాంబయ్య, చింతపట్ల సోమేశ్వర్‌రావు, బోయినపల్లి యుగంధర్‌రావు, చిన్నపాక శ్రీనివాస్, మాడుగుల రాజు, దేవేందర్, బొట్ల భాస్కర్, నాగుల బాబు, చీదురు తిరుపతి, నరేశ్, రంగు కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సభ పోస్టర్ ఆవిష్కరిస్తున్న వినోద్‌కుమార్, దాస్యం వినయ్‌భాస్కర్



మాట్లాడుతున్న మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, పక్కన మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్

## కేసీఆర్ పాలనే శ్రీరామరక్ష

- బహిరంగ సభకు ప్రజలు భారీగా తరలిరావాలి
- రజతోత్సవాన్ని విజయవంతం చేయాలి
- మాజీ మంత్రి సత్యవతి రాథోడ్

మహబూబాబాద్, ఏప్రిల్ 19 (నమస్తే తెలంగాణ)/డోర్నకల్ : కేసీఆర్ పాలనే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. శనివారం శనివారం మహబూబాబాద్‌లో మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ క్యాంపు కార్యాలయంలో, డోర్నకల్‌లో బీఆర్ఎస్ నేత మాన్యు పాట్ని నివాసంలో ఆమె విలేకరుల సమావేశాల్లో మాట్లాడారు. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27న నిర్వహించనున్న రజతోత్సవ బహిరంగ సభకు ప్రజలు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. తెలంగాణ సాధనే ధ్యేయంగా ఏర్పడిన టీఆర్ఎస్ అనంతరం బీఆర్ఎస్‌గా అవతరించిందన్నారు. పదిహేను నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వ నిజ స్వరూపం, కుట్రలు బయటపడ్డాయన్నారు. మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని తెలంగాణ ప్రజలు కోటి కళ్లతో ఎదురు చూస్తున్నారన్నారు. సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది పడకుండా తాగు నీరు, మజ్జిగ ప్యాకెట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బహిరంగ సభకు వచ్చే ముందు గ్రామాల్లో పార్టీ జెండా ఆవిష్కరణ చేసి ర్యాలీగా సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ తన పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. కాంగ్రెస్ పాలన అట్టర్ ఫ్లాప్ అయిందని, రానున్న స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగురవేయాలన్నారు. రజతోత్సవ సభ విజయవంతానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని సత్యవతి అన్నారు. మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మాట్లాడుతూ రజతోత్సవ సభకు మహబూబాబాద్ నియోజకవర్గం నుంచి వేలాదిగా తరలిరావాలని, ఇందుకోసం ఆర్టీసీ బస్సులు, డీసీఎంలు, ఇతర వాహనాలు సమకూర్చామన్నారు. ప్రతి వాహనానికి ఒక ఇన్‌చార్జిని నియమించినట్లు తెలిపారు. కాగా, డోర్నకల్‌లో బంకంట్ సింగ్ తండాకు చెందిన మాలోత్ కృష్ణ బీఆర్ఎస్‌లో చేరగా సత్యవతి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మానుకోట పట్టణ అధ్యక్షుడు రవి, కార్యదర్శి రాజు, చిట్యాల జనార్దన్, అశోక్, పీఏసీఎస్ చైర్మన్ చేరెడ్డి భిక్షంరెడ్డి, మాజీ కౌన్సిలర్లు పోటు జనార్దన్, కొండేటి హేమచంద్రశేఖర్, నాయకులు కొత్త వీరన్న, కాలా యశోధర్‌జైన్, కందుల మధు, చంటి, గౌస్, సుర మధు తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు 4వ పేజీలో